
# భర్త గాడు

రమా రాజేశ్వరి



చైత్రకథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ -

"ఒరేయ్ భర్తా ఇట్రారా!" గర్జించింది అండాళ్ళు...

ఇల్లు ఊడుస్తున్న శంకరం భార్య గర్జనకు చేతిలోని చీపురు కట్ట కిందేసి మవునంగా వచ్చి చేతులు కట్టుకుని నిలబడ్డాడు

"సినిమాకెళ్దామా?"

"నేనెందుకండి ... మీ బోయ్ ఫ్రెండ్‌తో వెళ్ళండి మీరు".

"చంపుతాను రాస్కెల్ . సిగ్గు లేదు...నువ్వు నా భర్తవై ఉండి వేరొకన్తో సినిమా-కెళ్ళమంటున్నావు ఏం? నువ్వు మగాడివి కావా! నీకు మగతనం లేదా? డర్టీ పాయింట్ ఫైవ్...ఛీ!" అంది ఉమ్మేస్తూ....

"ఒరేయ్ ... నిన్నిన్ను పెళ్ళి చేసుకున్నప్పట్నుంచి ఎప్పుడైనా నన్ను నీ గది లోపలికి పిలిచావురా ... డర్టీ ... నేనే నీగదిలోకి రావాలిగాని...ఇంత పిరికి పుట్టుక ఎందుకు పుట్టావురా!...ఇదిగో... నేను..ఏమిటి నేను కాళిస్తున్నాను... వస్తున్నావా లేదా?" అని గళ్ళా పట్టుకుంది.

"మీకాళ్ళు పట్టుకుంటాను భార్యగారు...నాకు చాలా పనులున్నాయి రేపు ఉదయం ఇడ్లీ చేయడానికి పప్పురుబ్బాలి...చారు పొడి నూరు కుండి దంచుకోవాలి ... బియ్యం ఏరాలి...ఈ ఒక్కసారికి నన్ను వదిలిపెట్టండి...మీ కాళ్ళు పట్టుకుంటాను..." తలను వేలాడేసి... కాళ్ళు పట్టుకుని ప్రాధేయపడ్డాడు శంకరం.

"ఒరేయ్ బ్రూట్...వస్తావా.. బెల్ట్ తీయమంటావా"

"ఆ...ఆ..అమ్మా ..వద్దండి.. భార్యగారు...వస్తాను... వస్తాను.. నన్ను కొట్టొద్దు...చంపొద్దు... చచ్చేంత కాలం.. మీకు ఇంటివాడిగా ...వంటవాడిగా ఉంటాను నన్ను కొట్టద్దు...చంపొద్దు..." అరుస్తూ ...ఏడుస్తున్నాడు శంకరం

"మర్నాడువ్...బట్టలేస్కో... నీభర్త నిజంగా మొగాడేనే అనాలి నన్నందరూ. మొహం కడుక్కుని పౌడ రాసుకుని, మీసాలకు కాస్త నూనె రాస్కో...నేనలా సిగరెట్టు కాల్చివస్తాను..." అంటూ బాల్కని లోకి వెళ్ళిపోయింది అండాళ్ళు.

"అమ్మయ్యా" అనిసిట్టూర్చి... బాత్ రూమ్ కెళ్ళి బయట్కి కిరాగానే.

"ఎంతసేపురారోగి తొందర్రా" కోపంగా సింహంలా చూస్తూ అంది అండాళ్ళు.

భయం- భయంగా ఆమెదగ్గరకు ఉరికాడు

"ప్యాంటుకూడా సరిగ్గా వేస్కోరాదు బాస్టర్డ్ నీ బ్రతుకే వేసురా" అని...కోపంగా... డ్రాయర్ నాడ విప్పి...మళ్ళీ సర్దికట్టి...ఇన్షర్టు చేసింది. ఇప్పుడున్నావురా మగాడ్లాగా" అంది పొగడ్తగా.

శంకరం సిగ్గుపడిపోయేడు.

"ఆ సిగ్గేవిటి...ఓవర్‌గాచేస్తే తాట వలుస్తాను...రాస్కెల్".

"వెళ్ళి-చెప్పులేస్కుని...తాళం పట్టుకుని బయట నుంచో పో!" అని ఒక్కటి చరిచింది భుజంమీద.

నడవకుండానే బయటొచ్చి పడ్డాడు శంకరం.

వెంటనేలేచి తాళం పట్టుకుని బయటకొచ్చి నిలబడ్డాడు.

ఆమె ఓ అరనిముషం తర్వాత వచ్చింది. గుండెలు సగం...వీపు సగం కనబడే జాకెట్టుతో పలుచని ఉల్లిపొర కాగితం లాంటి చీరకట్టుకుని...

శంకరం లొట్టలు వేసేడు.

ఒక్కటి చరిచింది దవడమీద.



# పుస్తక సమీక్ష

## మాదన్న మహామంత్రి

అనేక చారిత్రిక చిత్రపటాలతో సహా సుమారు 300 పేజీలున్న ఈ గ్రంథం వెల; రూ 30 ప్రతులను 'సావిత్రీ సదనం, 3-4-526/41. లింగంపల్లి, హైదరాబాదు-27 నుంచి పొందవచ్చు

'ఖుతుబ్‌షాహీ రాజ్యానికి కర్ణధారి అయిన తెలుగు తుది ప్రధాని మాదన్న'ను గురించిన గ్రంథం ఇది. 'ఉత్తర భారతాన్ని ముంచెత్తి, దక్షిణాపథాన్ని ఆపోశనం పట్టి సుడులు తిరుగుతూ, నురగలు గ్రక్కుతూ పరుగెత్తివస్తున్న పరాజయమే ఎరుగని మొఘల్ ప్రచండ అనీకములను అదిలించి ఆపిన శక్తి; చచ్చికూడా చావని వ్యక్తి; న్యాయం తప్పకుండా; స్వలాభాన్ని ఆపేక్షించకుండా దుష్ప్రచారాలను లెక్కచేయకుండా తన స్వామిసేవలో ప్రాణాలర్పించిన కీర్తిమూర్తి అయిన మాదన్న మహామంత్రికి తెలుగునాట నలుసంత స్మృతి చిహ్నం కూడా లేని లోటును, లోపాన్ని, చిన్ననాడే గ్రహించి, బాధపడిన శ్రీ కొమరగిరి వేంకట భూపాలరావు ఆ వెలితిని పూరించటానికి చాలాకాలం తీవ్రంగా శ్రమపడి ఆ మహామంత్రి జీవిత విశేషాలనూ, ఆయన సమకాలీన చారిత్రక, రాజకీయ, సాంఘిక పరిస్థితులను వివరిస్తూ ఒక చక్కని గ్రంథాన్ని వెలువరించారు.

ఈ పుస్తక రచనకొరకు శ్రీ భూపాలరావు బహుముఖంగా చేసిన పరిశ్రమ. కృషి చాలా గణనీయమైనవి, ప్రశంసనీయమైనవి.

మాదన్నను గురించి తానుచేసిన పరిశోధన సమగ్రమైనది కాదని వెల్లడిస్తూ, ఈ విషయంలో ఆసక్తి వున్నవారు మున్ముందు ఇతోధికంగా పరిశోధనలు జరపటానికి వీలుగా రూ. 25000ల మొత్తంతో నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు కూడా శ్రీ భూపాలరావు ప్రకటించటం ఆయన సహృదయతను, చిత్తశుద్ధిని ఆసక్తిని తెలుపుతున్నది.

## హాస్యవిపంచి

ముచ్చటైన బాపు ముఖచిత్రంతో 112 పేజీలతో, 175 కార్టూన్లతో కూడిన ఈ సంపుటం ధర రూ. 9 ప్రతులను, 7-1-78/ఎ అన్నపూర్ణ అమీర్‌పేట, హైదరాబాదు-16 చిరునామాకు రాసి తెప్పించుకొనవచ్చు.

వివిధ సాహితీ ప్రక్రియలలో రచనలు చేస్తున్న రచయితలు తమ గ్రంథాలను వెలువరిస్తున్నట్లుగానే వ్యంగ్య చిత్రకారులు కూడా తమ కార్టూన్ల సంపుటాలను ప్రచురించటం మొదలై క్రమంగా వేగాన్ని పుంజుకొంటున్నది. ఈ ప్రయత్నానికి లబ్ద ప్రతిష్ఠులతోపాటుగావర్ధిష్ణువులు కూడా పూనుకొంటుండటం సంతోషించదగిన విషయం. కాగా ఈ ఒరవడిలోనే యువ వ్యంగ్య చిత్రకారుడు శ్రీ తోపల్లి ఆనంద్ తమ కార్టూన్ల సంపుటం 'హాస్యవిపంచి'ని వెలువరించారు. ఇది కార్టూన్ ప్రియులకు మంచి కాలక్షేపాన్ని కలుగజేస్తుందనడంలో సందేహములేదు

సంకలన కర్త తన కార్టూన్లను 70వ పేజీ నుంచి చివరి వరకు 'కలగలుపు'గానే ప్రచురించినప్పటికీ ప్రారంభం నుంచి అక్కడివరకు వివిధ కార్టూన్లను విషయాన్నిబట్టి విభజించి లఘు వ్యాఖ్యానుగూడా జోడించి ముద్రించటం పుస్తకం నాణ్యతను పెంపొందించింది.

## పడగకింద పసితనం

(వచన కవిత)

రచన : ఆసు రాజేంద్ర, వెల:మూడు రూపాయలు. ప్రతులకు : ఎక్స్‌రే పబ్లిషర్స్, కొల్లూరి హౌస్, అమలాపురం-533202.

హాయిగా ఆడుతూ పాడుతూ చదువుకోవాల్సిన వయసులో ఇంటి బరువు బాధ్యతల్ని తనపై వేసుకోవాల్సిన పరిస్థితులకు లోనయి, డబ్బు సంపాదించాల్సిన అవసరం నేడు ఎందరో పసివాళ్ళకు ఎదురౌతోంది వాళ్ళతో చాకిరీ చేయించుకోవడమేగాని, వాళ్ళపట్ల కనీస సానుభూతినయినా చూపేవాళ్ళు చాలా తక్కువ. ఆ పసివాళ్ళ చీకటి జీవితాలలోని కష్టాలను కళ్ళకు కట్టినట్టు చిత్రించారు.

## ఇదియే ఇస్లాం

మూలం : సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది (రహ్మాలై), అనువాదం : ఎస్.ఎమ్. మల్లిక్; ప్రచురణ : తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్, లక్కడ్‌కోట్, హైదరాబాద్-500002. వెల : పది రూపాయలు.

ఖుర్ఆన్ వ్యాఖ్యాత, ప్రముఖ ఇస్లామీయ తత్వవేత్త, ఇస్లామీయ ఉద్యమానికి సారధ్యం వహించిన మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది (రహ్మాలై) రాసిన 'రిసాలయే దీనియాత్' అనే ఉర్దూ పుస్తకానికి అనువాదం యిది. అనేక ప్రపంచ భాషలతోపాటు, భారతదేశంలోని పన్నెండు బాషల్లోకి అనువదించబడిన యీ పుస్తకం ప్రపంచంలోని నిత్య సత్యాలను, మానవుడి ప్రధాన సమస్యలు, వాటికి పరిష్కారాలు విశదీకరిస్తూ, ఇస్లాం మౌలిక సిద్ధాంతాల వివరణ, వాటి అవగాహనను తెలియజేస్తుంది.

-జగన్ ❋

---

పక్షవాతం వచ్చిన వాడివల్లే...
శంకరం దవడ వంకరపోయింది.

"చూపు...చూడు. ఆడపుటక పుట్టాల్సింది. ఈ సిగరెట్టు కాల్చు" అంది చేతిలోని సిగరెట్టు పెట్టె విస్తూ

భయంగా చూసేడు శంకరం.

"కొట్టన్లేరా...కాల్చు" అంది.

సిగరెట్టంటించేడు శంకరం.

అంతలో ఆటోపిలిచి ఎక్కింది ఆండాళ్ళు.

"ఎక్కు" అంది గాండ్రింపుగా చూస్తూ.

ఎక్కాడు.

ఆటో కదిలింది.

"ఆ పోస్టర్ చూడు" అంది ఆండాళ్ళు.

శంకరం చూసేడు.

హీరో భుజంమీద హీరోయిన్ చేయివేసి వడగా నడుస్తోంది.

ఆండాళ్ళు కూడా శంకరం భుజంమీద చెయ్యివేసింది.

ఓ నిముషం తర్వాతచూస్తే...
శంకరం ఏడుస్తున్నాడు.

"ఏడుపెందుకురా..." గర్జించింది.

"మీ చెయ్యి చాలా బరువుగా ఉందండీ".

* * *

"ఒసేయ్... పెళ్లావా... ఏం.. సే...తున్నా...యే' తాగిన మైకంలో వస్తున్న ఆ అరుపులకు ఊహల్లోంచి బయటకొచ్చింది... ఆండాళ్ళు.

❋